12

# కొలొస్సయులకు: సమస్తానికి క్రీస్తే చాలు

**శీర్షిక**

ఎవరికి ఉత్తరం అడ్రస్ చేయబడిందో వారి పేరట యిది పిలువబడింది: “కొలొస్సయిలో ఉన్న పరిశుద్ధులకు, అనగా క్రీస్తునందు విశ్వాసులైన సహోదరులకు” (కొలొస్సయులకు 1:1).

**పూర్వ చరిత్ర**

లవొదికయకును (2:1; 4:13, 15, 16) మరియు హియెరాపొలికిని (4:13) సమీపంలో ఉన్న లికస్ లోయలో, ఎఫెసుకు 80 లేక అంతకంటె ఎక్కువ మైళ్ల దూరంలో కొలొస్సై ఉంది. పౌలు ఆ ప్రాంతాన్ని ఎన్నడూ సందర్శించినట్టు లేదు (2:1), అక్కడ క్రీస్తు నిమిత్తం అతడు ఎక్కువ అభిలాషగలవాడైయున్నాడు. పౌలు ఎఫెసులో పని చేస్తున్న దినాల్లో ఆ ప్రాంతంలోని స్థానిక సంఘాలు స్థాపింపబడియుండవచ్చు (అపొస్తలుల కార్యములు 19:10), ఎపఫ్ర అనేవానిచే ఆ పని జరిగియుండవచ్చు (1:7; 4:12, 13).

కొలస్సీ పత్రిక ఎఫెస్సీ ఉత్తరానికి జోడియైనట్టుంది. రెండును ఒకేసారి పౌలుచే రోమునుండి వ్రాయబడినట్టుంది (క్రీ.శ. 60–62; “ఎఫెసీయులకు: క్రీస్తు, ఆయన సంఘము” అనే వ్యాసం చూడు). ఈ రెండును ఒకే అంశాలను కవర్ చేస్తాయి, ఒకే విధమైన భాష ఉపయోగించబడుతుంది. ఎఫెసీయులకు వ్రాసిన పత్రికలో యివ్వబడిన దానిలోనుండి రమారమి నాల్గోవంతు యిందులో యివ్వబడింది (1:18 మరియు ఎఫెసీయులకు 1:22, 23; 1:20, 21 మరియు ఎఫెసీయులకు 2:12నుండి.; 1:25–27 మరియు ఎఫెసీయులకు 3:1నుండి. పోల్చి చూడు). ఏదియెలాగున్నా, రెండు పత్రికలలో నొక్కి చెప్పిన విషయాలు వేరుగా ఉన్నాయి. ఎఫెస్సీ పత్రిక క్రీస్తు సంఘాన్ని నొక్కి చెప్పుతుంది; కొలొస్సయులకు వ్రాసిన పత్రిక సంఘము యొక్క క్రీస్తును నొక్కి చెప్పుతుంది.

లికస్ లోయలోని సంఘాలలోనికి భిన్నమైన బోధ ప్రవేశించిన వర్తమానం (ఎపఫ్రొదితు ద్వారా కావచ్చు; 1:7–9 చూడు) ఎపఫ్రొదితు ద్వారా పౌలుకు వచ్చింది. ఈ అబద్ధ బోధ “జ్ఞానతత్వ వాదం” యొక్క తొలి రూపం కావచ్చు. రెండు మూడు శతాబ్దాలలో యిది బహుగా విస్తరించింది. “Gnosticism” అనేది *gnosis* గ్రీకు పదంనుండి వచ్చింది (“KNOW-sis” అని ఉచ్చరింపబడుతుంది). అంటే “తెలివి”

లేక “జ్ఞానము” అని అర్థం. “Gnostics” (“NOS-tics”) తమకు ప్రత్యేకమైన జ్ఞానం, ప్రత్యేకమైన ఆత్మీయ పరిజ్ఞానం, కేవలం ఏర్పరచబడిన కొద్దిమందికి మాత్రమే లభ్యమౌతుందని వారంటారు. “జ్ఞానతత్వవాదమనేది” అనేక వంటకాలను పులియబెట్టు వంటకం లాంటిది: అది కొంత క్రైస్తవ్యం, కొంత యూదా మతం, ఎక్కువ గ్రీకు తత్వ శాస్త్రం యొక్క మిళిత సారమైయుంది. కొలస్సీలో ప్రవేశించిన ఈ “భిన్నమైన బోధలోని” వింత ఆ రచనలో కన్పిస్తుంది: తప్పుడు ఫిలాసఫీ ప్రత్యేకమైన జ్ఞానము, తెలివి కొంతమంది ప్రత్యేకింపబడిన “పరిపక్వమైనవారికి మాత్రమే” లభ్యమౌతుందట (1:27, 28; 2:3, 8); ఆచార కర్మకు సంబంధించిన పండుగలు, విందులు (ప్రధానంగా యూదామతంనుండి) గ్రీకుల సన్యాసి సంబంధమైన ఆచారాలతో పెనవేయబడ్డాయి (2:14–17, 20–23); దేవదూతల ఆరాధన, ఎంతో దూరంలో ఉన్న దేవుని చేరే మధ్యవర్తులు (2:18, 23) అన్నీ మిళితమయ్యాయి.

అబద్ధ బోధను గూర్చి పౌలు చింత కలిగియున్నాడు. అది క్రైస్తవ్యంపై దాడి చేస్తున్నందుకు పౌలు ఎక్కువ అక్కర కలిగియున్నాడు: క్రీస్తు స్వభావం, (యోహాను సువార్త యొక్క వ్యాసంలో పూర్వ చరిత్రను చూడు) మరియు క్రీస్తు సమస్తానికి చాలు. క్రీస్తు, క్రీస్తుతో మానవ జ్ఞానం తత్వశాస్త్రం మనకు అవసరం లేదు కాని క్రీస్తు, ఆయన మార్గం మాత్రమే మనకు కావాలి అని పౌలు అంటున్నాడు.

దీనికినీ ఫిలేమోనుకు వ్రాసిన పత్రికకును ప్రత్యేకమైన సంబంధం ఉంది. ఫిలేమోను కొలస్సీ సంఘ సభ్యుడు; ఈ రెండు ఉత్తరాలు ఒకేసారి పంపబడ్డాయి (“తీతు, ఫిలేమోను: లోపముగా ఉన్నవాటిని దిద్దుట” అనే వ్యాసం నోట్సు చూడు).

**అవుట్‌లైన్**

పరిచయము (1:1–14).

I. క్రీస్తు సమస్తానికి చాలినవాడని స్థాపించబడింది (1:15–2:5).
   A. దేవునిచే ప్రత్యక్షపరచబడింది (1:15–23).
   B. పౌలుచే ప్రకటింపబడింది (1:24–2:5).

II. క్రీస్తు సమస్తానికి చాలు అనేదానిపై దాడి చేయబడింది (2:6–23).
   A. క్రీస్తు ఉపదేశం చాలు అనేదానిపై దాడి జరిగింది (6–9 వచనాలు).
   B. క్రీస్తు బాప్తిస్మం చాలు అనే దానిమీద దాడి జరిగింది (10–13 వచనాలు).
   C. క్రీస్తు నిబంధన చాలుననే దానిమీద దాడి జరిగింది (14–17 వచనాలు).
   D. క్రీస్తునందు దైవారాధన చాలు అనేదానిమీద దాడి జరిగింది (18–23 వచనాలు).

III. క్రీస్తు సమస్తానికి చాలినవాడనేది వర్తింపజేయబడింది (3:1–4:6).

A. క్రైస్తవ జీవితానికి ఆయన సంపూర్ణంగా చాలినవాడైయున్నాడు (3:1–17).

B. బాంధవ్యాలకు ఆయన సంపూర్ణంగా చాలినవాడైయున్నాడు (3:18–4:6).

1. గృహములలోని బాంధవ్యాలు (3:18–4:1).
2. దేవునితో సంబంధానికి (4:2, 3).
3. అవిశ్వాసులతో సంబంధానికి (4:5, 6).

ముగింపు (4:7–18).

**కొలొస్సయులకు వ్రాసిన పత్రికనుండి పాఠాలు**

"కనిపించని క్రొత్త నిబంధన పత్రికలను" గూర్చి కొందరు ఆందోళన చెందుతారు. తక్కినవాటిలో, లవొదికయ పత్రికను 4:16ను వారు సూచిస్తారు. "క్రొత్త నిబంధనలోని ఏ పత్రికలను పోగొట్టుకోలేదు." భద్రపరచబడని యితర పత్రికలు వ్రాయబడి యుండవచ్చు (1 కొరింథీయులకు 5:9), కాని అవి క్రొత్త నిబంధనలో ఎన్నడును భాగమైయుండ ఉద్దేశింపబడలేదు. మనం ఎలా క్రైస్తవులం కావాలో, ఎలా క్రైస్తవులుగా బ్రదకాలో, ఎలా పరలోకానికి వెళ్లాలో అనేవాటికి సంబంధించినవాటినన్నిటిని దేవుడు తన కరుణా హస్తంతో భద్రపరచాడు (2 తిమోతి 3:16, 17).

తండ్రి బాధ్యతను గూర్చి, కొలొస్సయులకు 3:21 మరియు ఎఫెసీయులకు 6:4ను పోల్చి చూడు. "పిల్లలకు కోపము రేపక" అంటే తండ్రి తన పిల్లలను క్రమశిక్షణలో పెట్టవద్దని కాదు (హెబ్రీయులకు 12:11 గమనించు). గాని, వారిని క్రమశిక్షణలో పెట్టే వైఖరిని గూర్చి మాట్లాడుతుంది. తరువాత ప్రయోగము కీలకమైనది: "వారి మనస్సు క్రుంగకుండునట్లు." మితిమించి కఠినమైన శిక్ష వారిని నిరాశపరచుతుంది – అశ్రద్ధ చేస్తే ఎలాంటిదో యిదియు ఆలాటిదే. శిక్షించడంలో తప్పిపోవడాన్ని తల్లిదండ్రుల నిర్లక్ష్యంగా పిల్లలు భావిస్తారు. క్రమశిక్షణ ప్రేమతో జరగాలి.

క్రీస్తులోనికి జనులు ఎదుగునట్లుగా – దైవికమైన జ్ఞానమంతటితో ప్రతి సువార్తికుడు లేక ఉపదేశకుడు ప్రసంగించవలసిన, ఉపదేశింపవలసిన, హెచ్చరించవలసినది ఏదో దానికి మంచి సంగ్రహము కొలొస్సయులకు 1:28. ఈ సందర్భములో "perfect" (KJV) అంటే, "పూర్ణముగా ఎదిగిన, పరిపక్వమైన" అని అర్థం (4:12 చూడు).

## వింత మతాచారము పట్టణంలోనికి (కొలొస్సయులకు) వచ్చినప్పుడు

మార్చి 1993లో Waco, Texasలోనికి ఒక వింత మతాచారము ప్రవేశించి, లోకపు దృష్టిని ఆకర్షించింది. అమెరికాలో మాత్రమే అంచనా వేయబడిన 30 లక్షల మంది

అమెరికావారు, ఎక్కువగా 18–28 మధ్యలోని యువకులు ఈ వింత మతాచార కార్యకలాపాలలో నిమగ్నులైయున్నారు. ఒంటరివారుగాను, దిక్కు తోచనివారుగాను, వ్యక్తిగతమైన చిక్కుల్లో యిరుక్కున్నవారుగాను ఉన్నవారికి యిది బహు ఆకర్షణీయంగా ఉంటుంది.

వింత మతాచారమనేదాన్ని నిర్వచించడం కష్టం, అయితే ఈ క్రింద చూపబడే లక్షణాలు దానికి ఉంటాయి: వారు క్రైస్తవులని చెప్పుకున్నా, మరో ప్రపంచపు మూల సూత్రాలను దానిలోనికి చేర్చుతారు. బైబిలుకు వారు నామమాత్రపు చోటునిచ్చినా, సాధారణంగా వారి మొదటి స్వామిభక్తి వేరొక అధికారం క్రింద ఉంటుంది. బైబిలును గూర్చి ఏమి నమ్మాలో వారిలో ఒక ప్రముఖుడు చెప్పిన దానిమీద ఆధారపడియుంటుంది. తప్పకుండ వారిమీద మానసికమైన (కొన్నిసార్లు శరీర సంబంధమైన) వశీకరణ యుక్తిగానో లేక బహిరంగంగానో ఉంటుంది.

కొలస్సీ సంఘాన్ని ఈ వింత మతాచార పద్ధతి అలుముకొంటున్న సమాచారం రోమా బంధకాలలో ఉన్న పౌలుకు వచ్చినట్టుంది. "పట్టణంలోనికి వింత మతాచార పద్ధతి వచ్చినప్పుడు" ఏమి చేయాలో పౌలు బదులిచ్చాడు.

I. పౌలు వెంటనే బదులిచ్చాడు.
   A. పరిస్థితిని అలక్ష్యం చేసి, అది పోతుందిలే అని పౌలు నిరీక్షించలేదు. కొలొస్సయుల దగ్గరకు పౌలు వెళ్లలేకపోయాడు గాని, అతడు వ్రాయగలిగాడు. ఈ పత్రిక ఆ సమస్యకు అతని తక్షణ స్పందన.
   B. వింత మతాచారమనేది మోసయుక్తమైనది, దాన్ని అణచలేదనుకో, త్వరలోనే ఎక్కువ మంది అనుచరులను సంపాదించుకోగలదు. సువార్త సత్యాన్ని నిర్లక్ష్యపెట్టి, సంఘం యొక్క శాంతిని, సామరస్యాన్ని పాడుచేస్తుంది.
      1. ఆలాటివారిని "కనిపెట్టియుండుడి" వారిలోనుండి తొలిగిపోవుడని పౌలు చెప్పాడు (రోమా 16:17; KJV). "కనిపెట్టియుండుడి" అంటే, "వారి విషయమై జాగ్రత్తగా ఉండుడి, వారిపై దృష్టి నిలుపుడి" అని అర్థం. NASBలో ("keep your eye on") "అలాంటివారిమీద దృష్టి నిలుపుడి" అని ఉంది. "నిర్లక్ష్యం" అనేదానికి యిది వ్యతిరేకమైన పదం.
      2. సంఘ నాయకులు ఈ విషయంలో నడిపించాలి (అపొస్తలుల కార్యములు 20:28–31; తీతు 1:9–11).

II. ఈ వింత మత దోషాన్ని పౌలు బహిరంగం చేశాడు.
   A. కొలొస్సయిలోనికి ప్రవేశించిన దోషము ప్రారంభ జ్ఞానతత్వవాదం యొక్క రూపం – గ్రీకు తత్వశాస్త్రం, యూదా మత కర్మకాండం క్రైస్తవ్యాన్ని పెనవేయ ప్రయత్నం చేసింది (కొలొస్సయుల పత్రికపై

వ్యాసంలోని నోట్సు చూడు). వారి దోషాన్ని ఖండించడానికి అతడు వెనుకాడలేదు.

1. సాధారణంగా అబద్ధ బోధకులకు వ్యతిరేకంగా సంఘాన్ని హెచ్చరించాడు (1:23; 2:4, 8).
2. వారు దోషులైయున్న అనేక దోషాలను పౌలు సూచించాడు. వారికి జవాబు చెప్పడంలో, వారి వింత మతాచారపు పదాలనే అతడు తెలివిగా ఉపయోగించాడు.
   ఎ. వారికి ప్రత్యేకమైన "జ్ఞానము" మరియు "తెలివి" ఉందని, "మర్మాలను" గ్రహించే సామర్థ్యం అది వారికిస్తుందని వారు చెప్పుకున్నారు.
      (1) నిజమైన జ్ఞానము క్రీస్తునందున్నదని పౌలు చెప్పాడు (1:28; 2:3; 4:5).
      (2) ఆ "మర్మము" క్రీస్తునందు *బయలుపరచబడిందని* పౌలు అన్నాడు (1:26, 27; 2:2; 4:3; "ఎఫెసీయులకు: క్రీస్తు, ఆయన సంఘము" అనే వ్యాసం చూడు).
   బి. జ్ఞానులమని చెప్పుకున్నారు. క్రైస్తవ్యంతో పాటు యూదా మత మూల సూత్రాలు గ్రీకు తత్వ శాస్త్రం అవసరమని వారన్నారు.
      (1) పాత ధర్మశాస్త్రము దాని విధులు సిలువలో మేకులతో కొట్టబడినట్టు పౌలు చెప్పాడు (2:14, 16). క్రొత్త నిబంధన "సున్నతి" ఆత్మ సంబంధమైనదే గాని శరీర సంబంధమైనది కాదు (2:11).
      (2) మానవ తత్వ జ్ఞానము గాని, పారంపర్యాలుగాని అవసరం లేదు (2:8, 9, 20–22).
   సి. వారికి సొంతమైన ఆరాధన ఉంది ("సొంతగా ఏర్పాటు చేసికొన్న మతం," 2:23). అది ఆత్మ సంబంధమైన మూఢ నమ్మకాలకు భయాన్ని ప్రోత్సహించాయి (2:15) దేవదూతారాధన (దేవదూతలు దేవుని చేరడానికి మధ్యవర్తులు అని చెప్పుకునేవారు, 2:18).
      (1) ఇదంతా కేవలం "ప్రదర్శన" మాత్రమే (2:23); ఇందులో సరుకు ఏమీ లేదని పౌలు అన్నాడు.
      (2) "ప్రధానులను, అధికారులను" (2:15) క్రీస్తు సిలువపై మరణించినప్పుడు ఓడించారు (2:14; ఆదికాండము 3:15; ప్రకటన 12:11); వాటికి భయపడనవసరం లేదు – వాటిని పూజించనవసరం తప్పక లేదు (ప్రకటన 19:10).

(3) దేవుని చేరడానికి క్రీస్తు సంపూర్ణంగా చాలినవాడు (2:19; 1 తిమోతి 2:5 చూడు)!

డి. బాప్తిస్మము వంటి క్రైస్తవ విధులు ప్రభావ రహితమైనవి; “ఎదుగుదలను,” ఆధిక్యతను సంపాదించుకొనడానికి వారు ప్రత్యేకమైన కర్మకాండను సిఫారసు చేశారు.

(1) బాప్తిస్మమను నీటి సమాధినుండి ఒకడు లేపబడినప్పుడు, క్రీస్తునందు అతనికి నూతన జీవము ఉంది అని పౌలు చెప్పాడు (2:12, 13).

(2) మానవ తత్వ శాస్త్రంవలన పరిపక్వం పొందలేదు గాని, క్రీస్తు కోరిన జీవితాన్ని జీవించడంవలనను క్రీస్తు ద్వారా పొందగలం (1:28; 2:10; 3:1నుండి.; 4:12).

B. మన ప్రసంగాలు, ఉపదేశాలు ఎప్పుడును అనుకూలంగానే ఉండాలి గాని ప్రతికూలంగా ఉండకూడదని కొందరంటారు. ఆలాటి భావన సహజ జ్ఞానానికిని, బైబిలు ఉపదేశానికిని వ్యతిరేకమైయుంది (2 తిమోతి 4:1–4). మన విధానంలో “ప్రేమయందు” అనుకూలంగా ఎల్లప్పుడు ఉండాలి (ఎఫెసీయులకు 4:15), కాని కొన్నిసార్లు దోషాన్ని ఎత్తి చూపక తప్పదు. “అబద్ధ ప్రవక్తలనుగూర్చి జాగ్రత్తపడుడి. వారు గొఱ్ఱెల చర్మములు వేసికొని మీయొద్దకు వత్తురు కాని లోపల వారు క్రూరమైన తోడేళ్లు” అని ప్రభువు అన్నారు (మత్తయి 7:15; ఎఫెసీయులకు 5:6; 2 పేతురు 2:1; 1 యోహాను 4:1 పోల్చి చూడు).

III. పౌలు క్రీస్తును ఘనపరచాడు.

A. అన్నిటిపైన, వింత మత దోషాన్ని ఎదుర్కొనడానికి, పౌలు క్రీస్తును ఘనపరచాడు. క్రీస్తు యివ్వలేని దేనిని ఈ అబద్ధ బోధకులు యివ్వలేరు. “క్రీస్తే సర్వమునకు చాలినవాడు,” క్రొత్త నిబంధనలోని క్రీస్తు తత్వశాస్త్రం యొక్క బహు గంభీరమైన ప్రతిపాదనలు యిక్కడున్నాయి (1:15–19; 2:9, 10).

B. మన ఉపదేశంలోను, మన ఆలోచనలోను, మన జీవితాల్లోను క్రీస్తును కేంద్రంగా నిలుపుకొందాం (1 కొరింథీయులకు 2:2; గలతీయులకు 6:14)!

ముగింపు

A. ఆత్మ సంబంధమైన బెదిరింపులను కాలానుకూలంగా ఎదుర్కోవాలి. నూతన వింత మతాలు పుట్టకుక్కలుగా లేవవచ్చు. సువార్తను బెదిరించేవాటిని మనం ఎల్లప్పుడు ఎలా ఎదుర్కోగలం? క్రొత్త నిబంధన

సత్యాలతో మన మనస్సులను ఊరబెట్టాలి; ప్రత్యేకించి యేసును గూర్చిన సత్యాన్ని నకిలీ నోట్లను కనుగొనడానికి నియమింపబడినవారు మొదటిగా అసలైన నోట్ల విషయమై క్షుణ్ణంగా తర్ఫీదు పొందాలి; అప్పుడు వారు ఆ వ్యత్యాసాన్ని పసిగట్టగలరు.

B. ఆయనకు, అయన కుమారునికి, ఆయన వాక్యానికి నమ్మకముగా ఉండునట్లు దేవుడు సహాయము చేయును గాక!